# Eenadu

## ‘నెలాఖరులోగా ఉద్యోగ ప్రకటనలు’

**మార్కాపురం, న్యూస్‌టుడే:** వివిధ ఉద్యోగాల భర్తీకి ఈ నెలాఖరులోగా ప్రకటనలు విడుదల చేయనున్నట్లు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఛైర్మన్ పి.ఉదయ్‌భాస్కర్ తెలిపారు. ప్రకాశం జిల్లా మార్కాపురంలో విలేకరులతో మాట్లాడారు. 4,009 ఉద్యోగ నియామకాలు చేపట్టేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. వాటిలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఉద్యోగాల భర్తీకి సంబంధించిన ప్రకటన ఇప్పటికే ఇచ్చామని తెలిపారు. త్వరలో గ్రూప్-2లో 750, గ్రూప్-3లో వెయ్యి పోస్టులను భర్తీ చేస్తామన్నారు.